# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 269 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 26 మే 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



# పద్మ పురస్కారాల ప్రదానం

**ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని**

**క్రీడల విభాగంలో పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**

**దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్**



**న్యూఢిల్లీ, మే 25 (నమస్తే ఉదయం)**

రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు.

**దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్ పురస్కారం**

బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ధర్మేంద్ర పేరు ప్రకటించగానే ఆయన కూతురు అహానా డియోల్ భావోద్వేగానికి గురయ్యారు. అంతకుముందు ఈ గౌరవం తమ కుటుంబానికే కాకుండా యావత్ దేశానికి ఆనంద క్షణం అని హేమా మాలిని ఏఎన్ఐతో అన్నారు. "ఇది మమ్మల్ని చాలా సంతోషపరుస్తుంది, యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇది ముందే వచ్చి ఉంటే, ధర్మేంద్రజీ చాలా సంతోషించేవారు. ఆయన్ని చూసి అభిమానులు మరింత సంతోషించేవారు." అని ఆమె అన్నారు. మెడిసెన్ విభాగంలో తెలంగాణకు చెందిన వైద్యులు గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి పద్మ అవార్డులు అందుకున్నారు. కళల విభాగంలో దీపికా రెడ్డి పద్మ అవార్డు అందుకోగా సాహిత్యం- విద్య విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంపటి కుటుంబ శాస్త్రి పద్మ పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు పద్మ అవార్డు ప్రకటించగా ఆయన కుమారుడు పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కార గ్రహీతల అధికారిక జాబితాను ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్‌సంగ్ హీరోలను ఎంపిక చేసింది. 2026 సంవత్సరానికిగానూ మొత్తం 131 పద్మ పురస్కారాల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలుపగా, మిగతా అవార్డులను రెండో విడత జరిగే కార్యక్రమంలో అందజేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. కళలు, సాహిత్యం, సామాజిక సేవ, వైద్యం, విద్య, ప్రజా సేవ వంటి వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు సమాజానికి అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, దీర్ఘకాలిక కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పౌర పురస్కారాలను అందజేస్తారు.

పద్మవిభూషణ్

ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్

అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్

కె.టి.థామస్(కేరళ)కు పద్మవిభూషణ్

సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్

కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్

పద్మభూషణ్

నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)- అమెరికా

మమ్ముట్టి (కళలు)- కేరళ

అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర

కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు

పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)- మహారాష్ట్ర

ఎస్‌కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)- తమిళనాడు

శతావధాని ఆర్ గణేశ్ (కళలు)- కర్ణాటక

శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఝార్ఖండ్

ఉదయ్ కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర

వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఢిల్లీ

వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)- కేరళ

విజయ్ అమృత్‌రాజ్ (క్రీడలు)- అమెరికా

భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్



## హైదరాబాద్ మెట్రోపై హక్కులు

# ప్రభుత్వానికి బదిలీ

**రూ.13,600 కోట్లు రీఫైనాన్సింగ్**

**హైదరాబాద్ మెట్రో రైలుకు రూ.13,600 కోట్లు రీఫైనాన్సింగ్**

**ఐఆర్‌ఎఫ్‌సీతో ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ ఒప్పందం**

**సీఎస్ సమక్షంలో రీఫైనాన్స్ ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రతినిధులు**

**హైదరాబాద్, మే 25 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం జరిగింది. నగర మెట్రో రైలుకు రూ.13,600 కోట్లు రీఫైనాన్సింగ్ చేసేందుకు ఐఆర్‌ఎఫ్‌సీతో ఎల్‌అండ్‌టీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. మెట్రో రైలు రీఫైనాన్స్ ఒప్పందంపై సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఐఆర్‌ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబే, సీఎస్ రామకృష్ణారావు సమక్షంలో దిల్లీలో ఒప్పందంపై సంతకాలు చేశారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల పద్ధతిలో రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో కనెక్టివిటీతో ట్రాఫిక్ సమస్యలకు చెక్ : ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మెట్రో రైలు 100 శాతం యాజమాన్యం వాటా తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ అయినట్లు వెల్లడించారు. భాగ్యనగరంలో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా ..మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళ సంఘాల భవనాల

# శంకుస్థాపన కార్యక్రమం

**సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి అవుతుందని వెల్లడి**



**హైదరాబాద్, మే 25 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు.

గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం : ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి ..మిగతా 2లో

# రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది : కేటీఆర్



**హైదరాబాద్, మే 25 (నమస్తే ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గాన్ని మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కూకట్‌పల్లిలో తీవ్రమైన మంచినీటి సమస్యలు ఉండేవని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని పూర్తిగా పరిష్కరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్ అందించామని, భవిష్యత్తులో హైదరాబాద్ మహానగరానికి ..మిగతా 2లో



# అంతర్‌రాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలలో పూర్తి ప్రాధాన్యత**

**పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం**

**రెండు రాష్ట్రాల్ర త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు**

**మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

2లో..



# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఎనిమిది మంది యువకులు మృతి**

**న్యూఢిల్లీ, మే 25 (నమస్తే ఉదయం)**

మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలాద్‌పుర్-మహాబలేశ్వర్ రహదారిలోని అంబెనాలి ఘాట్ ప్రాంతంలో స్కార్పియో వాహనం లోయలో పడిపోవడంతో ఎనిమిది మంది యువకులు మృతి చెందారు. దాపోలి నుంచి సతారాకు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన విషయం ఆలస్యంగా బయటపడటంతో సోమవారం ఉదయం వరకు సహాయక చర్యలు కొనసాగాయి. పోలీసుల వివరాల ప్రకారం, బాధితులు ఆదివారం తెల్లవారుజామున దాపోలిలోని హర్నై ప్రాంతం నుంచి స్కార్పియో వాహనంలో ..మిగతా 2లో

### రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళ సంఘాల భవనాల

# శంకుస్థాపన కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...

నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని, అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్ల చెల్లింపులో జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు.

ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే : మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము



మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు.

మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన : రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గా స్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

"మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి మహిళలతో రైస్ మిల్లులు పెట్టించే బాధ్యత తీసుకుంటాం. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గౌడౌన్లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. దళారులు, వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని గుర్తించి ఇకపై మహిళా సంఘాల వద్దే వడ్లు భద్రపరుస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదు. మహిళలను బస్సులకు యజమానులు చేశాం. అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టండి. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండి. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఈ ప్రభుత్వం కలకాలం ఉంటుంది" – రేవంత్ రెడ్డి

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

సతారాకు బయలుదేరారు. ఉదయం 5 నుంచి 6 గంటల మధ్య పోలాద్‌పుర్–మహాబలేశ్వర్ రోడ్డులోని అంబెనాలి ఘాట్ వద్దకు చేరుకున్న సమయంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు భావిస్తున్నారు. దీంతో కారు సుమారు 800 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. లోయలో పడిపోయిన వాహనం పూర్తిగా ధ్వంసమైంది. అయితే బాధితులు సతారాకు చేరుకోకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఫోన్లు కూడా అందుబాటులో లేకపోవడంతో బంధువులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు మొబైల్ టవర్ ఆధారంగా వారి చివరి లొకేషన్‌ను గుర్తించే ప్రయత్నం చేశారు. బాధితుల మొబైల్ ఫోన్ సిగ్నల్ చివరిసారిగా పోలాద్‌పూర్ సమీపంలో నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

ఆ తర్వాత పోలీసులు, స్థానిక విపత్తు నిర్వహణ బృందాలు కలిసి అంబెనాలి ఘాట్ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. సోమవారం ఉదయం లోయలో పడిపోయిన స్కార్పియో వాహనాన్ని గుర్తించారు. కారు లోయలో చాలా లోతులో పడిపోవడంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. మహాబలేశ్వర్ ట్రెక్కర్స్, ప్రతాప్‌గఢ్ సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు, స్థానిక అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాదంలో మరణించిన వారంతా సతారా జిల్లా కోగావ్ తాలూకాలోని ఆస్గావ్ గ్రామానికి చెందిన యువకులే. వీరు పర్యటన నిమిత్తం దాపోలి వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. మృతుల్లో మహేశ్ పవార్, ఆదిత్య సాళుంఖే, రితేష్ లోఖండే, సుహాస్ లోఖండే, అంష్ చవాణ్, ఉత్కర్ష్ శింగ్టే, అనిల్ శింగ్టే, నితిన్ నాయకొండే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన ప్రాంతం అత్యంత ప్రమాదకరమైన ఘాట్ రోడ్డుగా గుర్తింపు పొందింది. మలుపులు ఎక్కువగా ఉండటం, లోతైన లోయలు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి, తెల్లవారుజామున వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రమాదంపై మహారాష్ట్ర ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేసిన అధికారులు, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. వాహనం వేగంగా వెళ్లిందా? లేక డ్రైవర్‌కు నిద్రమత్తు వచ్చిందా? అనే కోణాల్లో కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను లోయ నుంచి బయటకు తీసే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే మృతుల కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

**మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి**

ఇదిలా ఉండగా మధ్యప్రదేశ్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఛత్తర్‌పూర్ జిల్లాలో జరిగిన ఈ–రిక్షాను ఎదురుగా వేగంగా వచ్చిన ట్రక్ ఢీకొట్టింది. దీంతో ఇద్దరు చిన్నారులు సహా ముగ్గురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం, మట్‌గువాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్వాహా గ్రామం సమీపంలో ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులు ఈ–రిక్షాలో ప్రయాణిస్తున్నారు. వారు నంద్‌గావ్‌లోని బంధువుల ఇంటి నుంచి తమ స్వగ్రామం హత్నాయికి తిరిగి వెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన ట్రక్ ఈ–రిక్షాను ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో సుమన్ ఆదివాసీ (17), ఆమె చెల్లెలు సోమవతి ఆదివాసీ (8), రాజ్‌కుమార్ ఆదివాసీ అక్కడికక్కడే మృతి చెందినట్లు మట్‌గువాన్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ అంకూర్ చౌబే తెలిపారు. ప్రమాదంలో మరో నలుగురు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గ్వాలియర్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదం అనంతరం ట్రక్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సీఎం సహాయ నిధి పేదల వైద్యానికి ఎంతో దోహదం: ఎమ్మెల్యే జిఎంఆర్

**కొత్తకోట, మే 25(నమస్తే ఉదయం)**

సీఎం సహాయనిది పేదల వైద్యానికి ఎంతో దోహదపడుతుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. కొత్తకోట మండలం రాయిని పేట గ్రామానికి చెందిన లాలు కుమారుడు అబ్దుల్లా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం హైదరాబాద్ లో నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 1,50,000 రూపాయల ఎల్‌ఓసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు.అనంతరం వడ్డేవాటా తండా గ్రామానికి చెందిన పాత్లవత్ జూలి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, ఆమె వైద్యం నిమిత్తం హైదరాబాద్ లో నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 75,000 రూపాయల ఎల్ ఓ సి దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ అందజేశారు.



# అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**హైదరాబాద్, మే 25 (నమస్తే ఉదయం**

నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా–కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక



రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



### హైదరాబాద్ మెట్రోపై హక్కులు

# ప్రభుత్వానికి బదిలీ

మొదటి పేజీ తరువాయి...

సిద్ధంగా ఉంటుందన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో హైదరాబాద్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని అన్నారు. రాజధాని నగరంలోని అనేక ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ పెరిగితే ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రయాణికులు సులభంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. రాజధానిలో సమర్థవంతమైన ప్రజారవాణా : మెట్రోకు సంబంధించిన రుణాలను రీఫైనాన్స్ చేసినందుకు సహకరించిన భారత ప్రభుత్వానికి, ఎల్‌అండ్‌టీ సంస్థకు, ఐఆర్‌ఎఫ్‌సీ, హెచ్‌ఎంఆర్‌ఎల్ బృందాలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని నగరంలో సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజారవాణా వ్యవస్థను విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

"హైదరాబాద్ మెట్రో 100 శాతం యాజమాన్యం వాటా తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ అయింది. మెట్రో ఆర్థికభారం తగ్గించేందుకు రీఫైనాన్సింగ్ ఎంతగానో దోహదపడనుంది. మెట్రో భవిష్యత్ విస్తరణ ప్రణాళికలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. నగర రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ ఆర్థికవృద్ధికి హైదరాబాద్ కీలక ఇంజిన్‌గా ఎదుగుతోంది" – రామకృష్ణారావు, సీఎస్

మొదటి దశ ప్రభుత్వపరం కావడంతో ఇక రెండో దశ పనులు మరింత వేగంగా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, రీ – ఫైనాన్సింగ్, రెండో దశ అభివృద్ధి పనుల పురోగతికి ఇది ఎంతగానో దోహదపడనుంది. రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో ఫేజ్ 2–ఏ : మెట్రో మొదటి దశ 3 కారిడార్లను (69 కి.మీ.) కవర్ చేస్తూ రూ. 22,000 కోట్లతో అమలు చేశారు. ఫేజ్ 2–ఏ లో భాగంగా మొత్తం 76.4 కి.మీల నూతన మార్గాన్ని నిర్మించనున్నారు. దీనిని రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 5 కారిడార్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.





## అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర్ కాంబ్లే**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25 (నమస్తే ఉదయం)**

గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని భీంనగర్ లో గల సర్వే నంబర్ 454లో ఉన్న ప్రభుత్వ మున్సిపల్ ప్రజా ఉపయోగ స్థలాన్ని (ఓపెన్ స్పేస్) కొందరు వ్యక్తులు ఆక్రమించి, నిర్మాణాలు చేపడుతున్నారని, నిర్మాణాలు తొలగించాలని గద్వాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ రామలింగేశ్వర్ కాంబ్లే అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భీంనగర్ లో గల సర్వే నంబర్ 454లో ఓపెన్ స్పేష్ ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న నిర్మాణాలను తొలగించి, అట్టి స్థలాలను మున్సిపాలిటి స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గద్వాల మున్సిపాలిటి పరిధిలోని సర్వేనంబర్ 454లో 1980లో డిటిసిపి అనుమతులతో లేఅవుట్ వెంచర్ (ఎల్ పి నెం. 22/79, సర్వే నెం. 454) నిర్మాణం చేపట్టగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఖాళీ స్థలం, బావి ఉన్న స్థలం గద్వాల మున్సిపాలిటీకి అప్పగించారు. ఇట్టి ఓపెన్ స్పేష్ స్థలంపై కొందరు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించగా మార్చి 24 2023న తెలంగాణ హైకోర్టు (సెకండ్ అప్పీల్ నెం. 919/2011) ఓపెన్ స్పేష్ గద్వాల మున్సిపాలిటికి చెందుతుందని స్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కొందరు వ్యక్తులు, ప్రజలను అయోమయానికి గురిచేస్తూ.. సర్వే నంబర్ 454లోఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ప్రజా ఆస్తులను కాపాడాల్సిన పూర్తి చట్టబద్ధమైన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది అని,మున్సిపాలిటి పరిధిలో లేఅవుట్‌లలో కేటాయించిన ఓపెన్ స్పేస్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ ప్రయోజనాల కోసం మళ్లించకూడదని ఆయన వెల్లడించారు.ప్రజా ఆస్తులకు శాశ్వత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ కోరారు.గద్వాల మున్సిపల్ అధికారులను తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించి, అక్రమ పనులను నిలిపివేయించాలని, నిబంధనలను ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

# క్లాసికల్ డ్యాన్స్‌తో పాటు పెయింటింగ్‌లో రాణిస్తున్న వైశాలి సాగర్



తాను గీసిన చిత్రాలతో వైశాలి సాగర్



విఘ్నేశ్వరుని చిత్రాన్ని గీసిన వైశాలి సాగర్


వైశాలి సాగర్ చేతితో గీసిన శ్రీ వెంకటేశ్వరుని చిత్రం

**బుద్వేల్, మే 25 (నమస్తే ఉదయం) :**

కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అనే నానుడి ని నిజం చేస్తు తన ప్రతిభ తో లక్ష్మీగూడ కు చెందిన కరుణాకర్ సాగర్ లావణ్య ల కుమార్తె వైశాలి సాగర్ అందరిని ఆకట్టుకుంటున్నారు. 10వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాల వైశాలి సాగర్ క్లాసికల్ డ్యాన్స్ తో పాటు కలర్ ఆర్ట్స్, ఫ్లోర్ ఆర్ట్స్ లో ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రాశ్చత్య నాగరికతకు భానిసలవుతు భారతీయ కళలు, సంస్కృతికి దూరంగా ఉంటున్న యువత కు మన కళలు, సంస్కృతిని నేర్పించాలనే ఉద్దేశ్యంతో క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకున్నానని, చిత్ర లేఖనం అంటే మక్కువ పెంచుకున్నానని వైశాలి సాగర్ చెబుతున్నారు. రెండు సంవత్సరాలుగా ఇప్పటి వరకు 35 నుంచి 40 క్లాసికల్ డ్యాన్స్ ప్రోగ్రామ్ లు చేశానని, యాదగిరి నర్సింహ్మ స్వామి బ్రహోత్సవాల సందర్భంగా 2026 ఫిబ్రవరి 22న చేసిన నృత్యం నన్ను ఎంతగానో ఆనంద పరిచిందన్నారు. ఇటీవల జరిగిన జర్నలిస్టుల ఆటల పోటీల సం దర్భంగా తాను ప్రదర్శించిన క్లాసికల్ డ్యాన్స్ ను చూసిన వారు తనను ఎంతో అభినందించి బహుమతులు అందజేశారన్నారు. దుర్గానగర్ లో ఉన్న తాండవ డ్యాన్స్ అకాడమి నిర్వాహకులు క్రిష్ణవేణి, వెంకట్ మాస్టర్లు తనకు క్లాసికల్ డ్యాన్స్ లో శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తు వస్తున్నారన్నారు.

**పెయింటింగ్ లో పలు చిత్రాలు గీశాను :**


మూడు సంవత్సరాలుగా ఫ్లోర్ పెయింటింగ్, పేపర్ పెయింటింగ్, వాటర్ పెయింటింగ్ లు వేస్తు న్నానన్నారు. ఇవి తాను స్వంతంగా నేర్చుకున్నానని తెలిపారు. మొదట్లో యూ ట్యూబ్ లో చూసి బొమ్మలు గీసేదాన్నని, ఆ తర్వాత బొమ్మలు గీయడం అలవాటైపోయిందన్నారు. దేవుళ్ల చిత్రాలతో పాటు మనుషుల బొమ్మలు గీయడం నేర్చుకున్నానన్నారు. క్లాసికల్ డ్యాన్స్ తో పాటు పలు చిత్రాలను గీస్తున్న వైశాలి సాగర్ ను ఆమె చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయులు, బంధువులు అభినందిస్తున్నారు.

**పెయింటింగ్ లో పలు చిత్రాలు గీశాను :**

మూడు సంవత్సరాలుగా ఫ్లోర్ పెయింటింగ్, పేపర్ పెయింటింగ్, వాటర్ పెయింటింగ్ లు వేసు న్నానన్నారు. ఇవి తాను స్వంతంగా నేర్చుకున్నానని తెలిపారు. మొదట్లో యూ ట్యూబ్ లో చూసి బొమ్మలు గీసేదాన్నని, ఆ తర్వాత బొమ్మలు గీయడం అలవాటైపోయిందన్నారు. దేవుళ్ల చిత్రాలతో పాటు మనుషుల బొమ్మలు గీయడం నేర్చుకున్నానన్నారు. క్లాసికల్ డ్యాన్స్ తో పాటు పలు చిత్రాలను గీస్తున్న వైశాలి సాగర్ ను ఆమె చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయులు, బంధువులు అభినందిస్తున్నారు.



యాదగిరి నరసింహ స్వామి సన్నిధిలో క్లాసికల్ డాన్స్ చేస్తున్న వైశాలి సాగర్


తాను గీసిన మహిళా చిత్రం తో వైశాలి సాగర్


తనకు వచ్చిన బహుమతులతో వైశాలి సాగర్

## అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**జిన్నారం పురపాలిక అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధుల కేటాయింపు**

**మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, మే 25 ( నమస్తే ఉదయం):**



జిన్నారం మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేసారు. జిన్నారం మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని శివనగర్, రాళ్లకత్వ, రాళ్లకత్వ తండా, సోలక్పల్లి, అండూర్, ఇమామ్ నగర్, ఊట్ల, దాదిగూడెం, మంగంపేట, జిన్నారం, జంగంపేట, కొడకంచి, నల్తూరు, కొర్లకుంట వార్డుల్లో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గంతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 75 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రజల నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని,వారి నమ్మకానికి అనుగుణంగా వచ్చే ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాలకవర్గం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాలను కనుకోవాలి

**బుద్వేల్, మే 25 (నమస్తే ఉదయం)**


ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

యూరియా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొందరు యూరియా పై చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయన మీడియా కు ఓ లేఖ ను విడుదల చేశారు. గత 15 సంవత్సరాలుగా ఇతర ఎరువులతో పోలిస్తే యూరియా చౌకగా లభ్యమౌతున్నందు వలన వివిధ పంటలలో యూరియా వాడకం గణనీయంగా పెరిగిందన్నారు. దీని వల్ల దిగుబడి లో పెద్ద మార్పులేనప్పటికి ఇతర ఆరోగ్య, వాతావరణ సమస్యలకు అధిక యూరియా వాడకం ప్రధాన కారణమైందన్నారు. గల్ఫ్ యుద్ధ ప్రభావం వలన యూరియా సరఫరా తగ్గినట్లయితే దాని ప్రభావం పెద్దగా ఉండదన్నారు. దానికి కారణం రైతాం గానికి, యూరియా కు ప్రత్యామ్నాయ మార్గాలు చాల ఉన్నాయని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలపారు. యూరియా సరఫరా రైతులు ఆశించినంత లభ్యం కానట్లయితే ఆ ధరలతో నానో యూరియా మార్కెట్ లో కావాల్సినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కలకు కావాల్సిన నత్రజని అందించడం వల్ల యూరియా వాడకం ద్వారా వచ్చే ఫలితాలే నానో యూరియా వలన వస్తాయని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వంచే ధృవీకరించబడిన జీవన ఎరువులు కూడా మార్కెట్ లో అందుబాటులోకి వచ్చాయని వాటిని కూడా యూరియాకి ప్రత్నామ్నాయంగా వాడవచ్చని ఆయన సలహా ఇచ్చారు. పచ్చిరొట్టె విత్తనాలు రైతాంగం సేకరించి తొలకరి వర్షాలు రాగానే పొలాలలో చల్లి, విత్తిన 40 రోజులలో ఆయా పంటలను పొలంలో కలియదున్నినట్టైయితే నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి నేల ఆరోగ్యం బాగు ఒటుందని ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. పసిఫిక్ మహా సముద్రంలో ఎర్పడిన ఎల్ నీ నో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం కొంచెం తగ్గే అవకాశం ఉన్నందున బోరు, బావులు, చెరువుల క్రింద వరికి బదులు పప్పు దినుసులు, నూనె గింజల పంటలతో ఆటు ఇతర మెట్ట పంటలు వేసుకున్నట్లైయితే వాటికి యూరియా వాడకం పెద్దగా అవసరం ఉ ఒడదన్నారు. రైతులు యూరియా కు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంభించాలని సలహా ఇచ్చారు. ఈ పరిస్థితులను ఒక సదావకాశం తీసుకుని వంట మార్పిడి వైపు రైతాంగం మొగ్గ చూపాలని, ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు.


జలమండలి జీఎంకి వినతిపత్రం అందిస్తున్న అంజయ్య నగర్. డివిజన్ నాయకులు

## అంజయ్య నగర్ బస్తీ వాసుల దాహార్తి తీర్చాలి: ఆంజనేయులు సాగర్

**ఎత్తైన ప్రాంతాలకు బూస్టర్ మోటార్లు ఏర్పాటు చేయాలి**

**జూన్ 20 తర్వాత సమస్య పరిష్కరిస్తాం: జీఎం హరి శంకర్**

**శేరిలింగంపల్లి ,మే 25,(నమస్తే ఉదయం)**

ఎండలు మండిపోతున్న వేళ.. చుక్క నీటి కోసం బస్తీ జనం పడుతున్న గోసకు త్వరలోనే తెరపడనుంది. అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని ఎత్తైన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల తాగునీటి కష్టాలపై జలమండలి అధికారులు సాగర్ సానుకూలంగా స్పందించారు.డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్ధికి నగర్, రాజీవ్ నగర్, పీజేఆర్ నగర్, గుల్షన్ నగర్ బస్తీలలో కొన్ని ప్రాంతాలు ఎత్తుగా ఉ ఒడటం వల్ల గత కొంతకాలంగా మంచినీటి సరఫరా సక్రమంగా అందడం లేదు. ముఖ్యంగా ఈ వేసవికాలంలో తీవ్రమైన ఎండల కారణంగా నీటి అవసరం పెరగడంతో, రోజువారీ పనులు చేసుకోలేక స్థానిక మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు అంజేయులు సాగర్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. స్థానికులు తమ నీటి సమస్యను జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. బస్తీ వాసుల కష్టాలను తాగునీటి సమస్యపై ఇబ్బందిని జనరల్ మేనేజర్ హరి శంకర్ ని కలిసి తీవ్రతను వివరించారు. ఎత్తైన ప్రాంతాలకు నీరు చేరాలంటే బూస్టర్ మోటార్లు ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

**అధికారుల సానుకూల హామీ:**

నాయకుల విజ్ఞప్తిపై జనరల్ మేనేజర్ హరి శంకర్ సానుకూలంగా స్పందించారు. జూన్ 20వ తేదీ తర్వాత ప్రత్యేకంగా బూస్టర్ మోటార్లను ఏర్పాటు చేసి, నీటి ప్రెజర్ పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు, సరఫరాను మెరుగుపరిచేందుకు వీలుగా పాత పైప్‌లైన్లను కూడా త్వరలోనే మారుస్తామని జీఎం మాట ఇచ్చారు.

అధికారుల నుంచి స్పష్టమైన హామీ రావడంతో ఎత్తైన ప్రదేశాల్లో నివసిస్తున్న బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా వేధిస్తున్న తమ మంచినీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో స్థానిక నాయకులు సురేష్ సాగర్, సుబ్బయ్య, మురళి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిరంతరం శ్రమించే మాతృ మూర్తి సబితమ్మ

**రాజేంద్రనగర్ :**



నిరంతర అన్వేషి, సాధించిన దానితో తృప్తి చెందడం లేకుండా, అనునిత్యం పరుగు పందెంలో పాల్గొనడం సబితమ్మ కు అలవాటు .

ఆరుపదుల వయసులో కూడా, ఇంత మండుటెండల్లో, నిరంతరం మహేశ్వరం నియోజకవర్గం ప్రజల కు సేవ చేయుటకు వెళ్ళటం

ఏదైతే ఉందో, నిజంగా అనిర్వచనీయం ఈ వయసులో, ఈ పర్టిక్యులర్ డే వెళ్ళటం అంటే, నమ్మిన వాళ్ళ కోసం, ఎంత కష్టం ఐనా, నిటారుగా నిలబడే మనస్తత్వం కనపడుతుంది .

మండుటెండల్లో మహేశ్వరం నియోజకవర్గం ప్రజల కోసం పరితపిస్తున్న సబితమ్మ లో కనబడుతున్నదే అసలైన ఆనందం.

ఇంత ఎండలో మనం ఇళ్లల్లో ఉండి కూడా తట్టుకోలేకపోతున్నాం.. కానీ సబితమ్మ నిత్య అన్వేషి లా మహేశ్వరం నియోజకవర్గం ప్రజల బంగారు భవిష్యత్తు కోసం ఈ మండుటెండల్లో చెమటోడుస్తూ కష్టపడుతున్నారు. నిజంగా హృదయం ద్రవించిపోయే నిజం! జయహో సబితమ్మ


కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకట నర్సు కు ఫిర్యాదు చేస్తున్న బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి, తదితరులు

## గగన్ పహడ్‌లో అనధికారికంగా కొనసాగుతున్న కాంక్రీట్ మిక్సింగ్ యూనిట్ ను తొలగించాలి

**బుద్వేల్, మే 25 (నమస్తే ఉదయం):**

గగన్ పహడ్ ప్రెస్టీజ్ కల్పతరు ప్రాజెక్టు సమీపంలో నడుపుతున్న కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంటు వల్ల సిమెంట్ ధూళి, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, రహదారులపై మట్టి పేరుకుపోవడం జరుగుతుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆ బస్తీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకట్ నర్సు కు స్థానిక నాయకులు రమేశ్, ధనుంజయెడ్డి, రవి, పాపిరెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్ లతో కలసి ఫిర్యాదు చేశారు. గగన్ పహాడ్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన గేటు వరకు దుమ్ము దూళి తో నిండిపోతుందన్నారు. గగన్ పహాడ్ వద్ద సర్వీసు రోడ్డంతా సిమెంటు వ్యర్థాలతో ఎగుడుదిగుడుగా మారి ప్రమాదాలకు కారణమౌతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు క్రింద పడి ప్రమాదాల భారిన పడుతున్నారు. స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంక్రీట్ మిక్సింగ్ యూనిట్ పై చర్యలు తీసుకోవాలన్నారు. అదే విదంగా కాలుష్యానికి కారణమౌతున్న గగన్ పహడ్ బ్యాటరీ కంపెనీ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానికి స్పందించిన కాలుష్య నియం త్రణ మండలి ఈఈ వెంకట్ నర్సు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చట్టప్రకారం చర్యలు తీసుకు ఒటామని తెలిపారన్నారు.

## ఘనంగా గణపురం వెంకటేష్ (రాజు), లతల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం


పవిత్ర - పల్లవి లకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదిస్తున్న తల్లి తండ్రులు, బంధువులుద..



పవిత్ర - పల్లవి ల పుట్టు వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొన్న బంధువులు... పవిత్ర - పల్లవి తో....


చిన్నారులతో అప్పారెడ్డి గూడెం భీమయ్య, మాధవి లు

**కొత్తూరు సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో సందడి గా వేడుక**

**బుద్వేల్, మే 25 (నమస్తే ఉదయం) :**

షాద్ నగర్ నియోజకవర్గం, నందిగామ మండలం, అప్పారెడ్డిగూడెం వాస్తవ్యులు ఘనపురం వెంకటేష్ ( రాజు), లత ల కుమార్తెలు పవిత్ర , పల్లవి ల నూతన పుట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. కొత్తూరు సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంగ రంగ వైభవంగా జరిగిన పుట్టు వస్త్రాలంకరణ వేడుకలలో బంధువులు, కుటుంబ సభ్యులు సందడి చేశారు. పెద్ద నాన్నలు, పెద్దమ్మలు, అత్తలు, మామలు, వారి పిల్లలు, వారి కుటుంబ సభ్యులు ఈ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు జరుపుకోవాలి

**సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**

**శేరిలింగంపల్లి :మే 25,(నమస్తే ఉదయం)**

ప్రజలంతా మతసామరస్య వాతావరణంలో పరస్పర గౌరవంతో పండుగలను ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ కోరారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో వివిధ మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మత పెద్దలు, ప్రజలు పోలీసు శాఖతో చేతులు కలపాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ఎవరైనా గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించాలి. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్ గత 45 రోజులుగా పోలీస్ శాఖ బక్రీద్ పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని వివరించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని సీపీ తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యాపించే ఫేక్ న్యూస్ పాత వీడియోలు, తప్పుడు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో పండుగలు జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని కోరుతూ పండుగ సమయంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ... అందరి సహకారంతో పండుగలను చట్టబద్ధంగా ప్రశాంతంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా అసత్య ప్రచారాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాలంటీర్లు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.కూకట్పల్లి డీసీపీ రితిరాజ్ పీస్ కమిటీ సభ్యులు సమాజంలో శాంతి స్థాపనకు నాయకులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. జీహెచ్ఎంసీ తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఎస్ బి డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డిలతో పాటు సైబరాబాద్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ పలువురు హిందూ, ముస్లిం మత పెద్దల తోపాటు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.


సమావేశం మాట్లాడుతున్న సీపీ డీసీపీలు..


సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు పీస్ కమీటి నాయకులు..

# కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడింది..**

**అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది.. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలు మంచినీరు అందిస్తాం..**

**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**కూకట్ పల్లి, మే 25 (నమస్తే ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, బాలానగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, ఎస్టీపి ప్లాంట్లు, నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్ములు, పార్కులు, ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలానగర్ ఫ్లైఓవర్, కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని, దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి అన్నది కేటీఆర్ ప్రజలకు వివరించారు. అలాగే గతంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని, భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో, ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్లు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు. ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు, మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్**

**కొత్తకోట, మే 25(నమస్తే ఉదయం)**

కొత్తకోట మండలం మిరాసపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పై మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన పెట్రోల్ నిర్మాణ పనులకు వనపర్తి జిల్లా కలెక్టర్ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేలా నిర్ణయం తీసుకొని పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ లు మహిళా సంఘాలకు కేటాయించామన్నారు.ఈ బంకుల ఏర్పాటుకు అవసరమైన స్థలాలు, అనుమతులు, పెట్టుబడికి ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందజేశమన్నారు, బంకుల్లో వచ్చే ఆదాయం నేరుగా మహిళా సంఘాల సభ్యులకే చేరుతుందన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు.మహిళాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం, సోలార్ పవర్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంక్ లు, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, ఆర్టీసీ బస్సులు మహిళా సంఘాలకు అందజేశామన్నారు.దీనివల్ల మహిళల ఆదాయం పెరిగి, వారి కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడి, మహిళలు ఆర్థిక స్వాలంబన సాధిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణకు కట్టుబడి ఉంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్‌పల్లి, మే 25 (నమస్తే ఉదయం)**



దేవాలయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా రాచమల్ల బిక్షపతి గౌడ్, కమిటీ సభ్యులుగా కావాలి పాండు, ఎం. రమేష్, మెట్టు వినోద్, పి. నర్సింగ్ రావు, నోముల బాబురావులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన బండి రమేష్ గతంలో చిన్న గుడిగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామంలోని ప్రతి కుటుంబంపై ఉండి అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆలయ కమిటీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆలయం అనేది కేవలం పూజలు జరిగే స్థలం మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ఆలయ కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన మీరు అందరూ గ్రామ ప్రజలను కలుపుకొని ఆలయ గౌరవాన్ని మరింత పెంచాలని సూచించారు. భక్తి భావంతో, సేవా దృక్పథంతో పనిచేస్తూ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, అలాంటి పార్టీకి ప్రతి ఒక్కరూ బలంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గాలి బాలాజీ, కోపిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు తూము సంతోష్, రాచమల్ల శేఖర్ గౌడ్ తదితరులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 25 (నమస్తే ఉదయం)**

సీఎం రేవంత్ రెడ్డి నీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు .బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు సీఎం కి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్ కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్ కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన వేసవి శిక్షణ శిభిరం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25 (నమస్తే ఉదయం)**

గద్వాల పట్టణం పిఎం శ్రీ ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడమే ధ్యేయంగా విద్యా వారోత్సవాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గడచిన నెల రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు వేసవి సెలవులు వృథా చేయకుండా వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బండి విష్ణు నాయకులు నాగ శంకర్ ఉపాధ్యాయులు టిసి నరసింహులు, కృష్ణ, మహేందర్, యువతి,రాధిక, కల్పలత , ప్రశాంత్ రాధాకృష్ణారెడ్డి మరియు వందేమాతరం ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## దేవాలయాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి

**శ్రీ నల్ల పోచమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి**

**శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, మే 25 (నమస్తే ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ గా రాచమల్ల బిక్షపతి గౌడ్, సభ్యులు గా కవలి పండు, ఎం. రమేష్, పేరుమండ్ల నర్సింగ్ రావు, నోముల బాబు రావు, మెట్టు వినోద కి శుభాకాంక్షలు తెలియజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి..ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, శేఖర్ గౌడ్, తూము సంతోష్ పటేల్, సునీల్ యాదవ్, గాజుల మహేష్ గౌడ్, సప్పిడి భాస్కర్, సత్యనారాయణ, గజానంద్ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగారాం పెద్ద చెరువు కబ్జాలకు గురై సగానికి కుచించుకుపోయింది

**తక్షణమే గంగారం చెరువు పనులను పారదర్శకంగా చేపట్టాలి**

**చెరువు భూములను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బీజేపీ యువనేత రగిరి సాయిరాం గౌడ్ ఆవేదన**

**కూకట్ పల్లి, మే 25(నమస్తే ఉదయం)**

ఒకప్పుడు 118 ఎకరాల్లో విస్తరించి ఉన్న గంగారాం పెద్ద చెరువు ప్రస్తుతం సగానికి పైగా కుచించుకుపోయిందని బీజేపీ యువనేత రగిరి సాయిరాం గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో నీరు లేకపోవడంతో చుట్టుపక్కల కాలనీల్లో బోర్లు ఎండిపోతున్నాయని, ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సుందరీకరణ పేరుతో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని ఆయన విమర్శించారు. చెరువు పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. చెరువు స్థలాలు కబ్జాలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. తక్షణమే గంగారాం చెరువు సుందరీకరణ పనులను పారదర్శకంగా చేపట్టడంతో పాటు, అక్రమంగా ఆక్రమించుకున్న చెరువు భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చెరువు భూములను ఆక్రమించిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, అధికారులను ఆయన కోరారు. ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 25( నమస్తే ఉదయం)**



కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామ పంచాయతీకి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఇర్కిచేడు గ్రామస్తుడు నర్సింహులు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ... 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన గ్రామ పంచాయతీ నిధుల నుంచి సంబంధంలేని పనులకు దుబారా ఖర్చులు చేశారన్నారు. గ్రామ పంచాయతీ కార్యలాయనికి కొన్న వస్తువు, సామాగ్రి ఖర్చులను తన బందువుల పేరిట ఉన్న ఖాతాలోకి మార్చడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ నిధులు పెద్ద మొత్తంలో దుర్వినియోగం అయినట్లు పలు పత్రికలలో వార్తలు వెలువడ్డాయని, జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733